# నా తొలి రచన

"కథ రాయాలి, నేనూ రచయిత్రినవ్వాలి, నా పేరు ఒక పత్రికలో చూసుకుని ఆనందించాలి. పదిమందిచూసి నన్ను అభినందించాలి" ఇదీ నన్ను పట్టుకుని పీడించే బాధ.

* * *

ఎప్పట్నుంచీ ఈ ఆలోచన బయలుదేరిందో నాకే తెలియదు. నాకు తెలిసినవాళ్లో, బంధువులో, స్నేహితులో, ఎవరిపేరో ఒకరి పేరు చూసిన ప్రతి పుస్తకంలోను కనుపించటం, నామనస్సు చివుక్కుమని పించటం, దానిమీద నేనుమాత్రం 'రచయిత్రి' నెందుకొక్కూడదూ? అన్న ఆలోచన దాంతో, భోంచేసేటప్పుడు, స్నానం చేసేటప్పుడూ పొద్దస్తమానమూ అదే ఆలోచన అయిపోయింది. అన్నానికి కూర్చొని ముద్ద ఎత్తకపోవటం, అక్కడితో అమ్మచేతా అన్నయ్యలచేతా అందరిచేతా చీవాట్లూను వాళ్ళందరూ ఏమనుకునేవారంటే దీనికేదో పెళ్ళిపిచ్చి పట్టినట్టుంది అందుకే ఇలా ఆలోచనలు ప్రబలిపోతున్నై ఎలాగైనా పెండ్లి చేసెయ్యాలి" అని.

ఒకనాడు అందరం భోజనాల ముందు కూర్చున్నాం (ఒక్క మా నాన్నగారు తప్ప.) ఆయనకు మా అమ్మ సాధారణంగా మాతో వడ్డించదు లెండి. మా గోలలో ఆయనకు సరిగ్గా నాలుగూ అందవని, ముందైనా పెడుతుంది, లేదా వెనకైనా పెడుతుంది అలాగే ఆరోజు ముందు మా పిల్లలబంతి అన్నమాట మా అన్నయ్యలు, కాలేజి టైమ్ అవుతోందని, చెల్లెలు, తమ్ముడు స్కూల్ టైమ్ అవుతోందనీ, చిట్టిచెల్లాయ్ బొమ్మలాటకు వెళ్ళాలనీ, తలా ఒక హడావుడితో మూతికొల్తున్నా, చెయ్యికొల్తున్నా గబగబా భోంచేసేస్తున్నారు. ఏ హడావుడీ లేని నేను మాత్రం తీరిగ్గా ఆలోచిస్తూ అమ్మచేసిన వంటకు వక్రన్నాలెంచుతూ కందంచుతూ ఇది నెట్టేసి, అది నెట్టేసి చెయ్యికడుక్కుందామని లేస్తున్నాను. అమ్మకు గంపెడు దిగులేసింది 'అయ్యో! దాని మనసులో ఏమాలోచనో సరిగ్గా భోజనమన్నా చెయ్యలేదు. పోనీ ఈయన గారు దాన్ని కాలేజిలో నన్నా చేర్పారు కారు ఏదో అలా చదువు ధోరణిలోన్నా పడి ఉంటుందని అనుకోడానికి' అని అమ్మ ఏమేమో చదివేస్తోంది అష్టావధానం శతావధానమున్నా. అసలు ధోరణి ఏమిటో అమ్మకు మాత్రం ఏం తెలుసు పోనీ చెబుదామా అంటే ఈ అన్నయ్యలది పెద్ద గొడవ నేను ఏ పని చేయబోయినా ఆక్షేపణే తమరు మహా ప్రవీణులైనట్టు. పోనీ అచ్చంగా అమ్మతో చెప్పి దిగులు పడకే అసలు సంగతి ఇదీ అంటే ఊరుకుంటుందా. ఇప్పటికే తన కూతురు పెద్ద బియ్యే పాసైనట్టు, మా అమ్మాయి ఇంద్రుడు చంద్రుడంటుంది. అన్నయ్యలకు తగని

## కొల్లూరి సుబ్బాయమ్మ

మంట అసలమ్మకు నా మీద ఎందుకంటే అంత అభిమానం, నేను పరీక్షకు వెళ్ళిన మొదటిసారే పాసయ్యానెండి పాపం! మా అన్నయ్యలు పెద్దవాడు ఇంటర్ లో ఒకసారి ఫెయిలయితే, రెండోవాడు, స్కూలు ఫైనల్ లో రెండు సార్లు ఫెయిలయ్యాడు అందుకని మా అమ్మకు నన్ను చూస్తే కాస్త గురి. దానికి తగ్గట్టు నేను కథ రాస్తున్నానని తెలిసేనా ఆవిడ సంతోషానికి హద్దులు మీరిపోయి పొరుగింటి పుల్లమ్మతో, ఎదురింటి సుబ్బమ్మతో చెప్పి, గబగబా అన్నయ్యల ముందుకు పోయి 'మాకొర్రటా! మీకన్నా అది నయం. చక్కగా అది గనక మగబిడ్డగా పుట్టుంటే ఇంకా ఏంత పేరొచ్చేదో' అని అనేసింది అసలే నా మీద కోపమేమో, మా పెద్దన్నయ్య నన్ను మింగేంత పని చేస్తాడు! మళ్లీ ఏ డబ్బో అవసరమౌతుందనుకోండి అప్పుడు మాత్రం అమ్మకన్నతల్లి ఎక్కువగా భట్రాజు కీర్తనలు చదివేస్తాడు

అందుకనీ కంచాలు కడుగుతున్న దాన్నల్లా ఏదో ఐడియా వచ్చేసరికి అది ఆ బాత్ రూమ్ లోనే పారేసి గబగబా నా గదికి పోయి షెల్ఫులో వెతుకుదును గదా నా పెన్ కనిపించ లేదు ఇటు తిరిగి చూసేసరికి మా పెద్దన్నయ్య మహాఠీవిగా జేబులో నా కలం పెట్టుకుని, ఏదో సినిమా పాట ట్యూన్ లాటిది గానం చేసూ అద్దంలో చూసుకుంటూ తల తెగ దువ్వేస్తున్నాడు. నిజంగా నాకు ఒళ్ళు మండిందనుకోండి చెప్పొద్దూ! గబగబా వెళ్ళి వాడి జేబులో చెయ్యిపెట్టాను. వాడు నన్ను బతిమాలే ధోరణిలో పోజు పెట్టాడు. నేను ఒప్పుకోలేదు. ఇంకా సమయం మించితే ఎక్కడ అమ్మను పిలుస్తానని అనుకున్నాడో ఏమో గబగబా డ్రాయరులో పుస్తకాలు తీసుకొని వాకిట్లో ఉన్న సైకిల్ దగ్గరికి ఒక్క గెంతు గెంతాడు నేనూ వాడి వెనకాలే పరిగెత్తాను. ఏం లాభం! అప్పటికే వాడు వెనక్కు తిరిగి చెయ్యూపుతూ సందుమలుపు తిరిగేశాడు దేముడా! ఏమిట్రా తండ్రీ! విఘ్నేశ్వరుని పెండ్లికి వెయ్యి విఘ్నాలన్నట్టు, ఐడియా రావటమే అరుదు వచ్చిందేదో గబగబ గీకేద్దామంటే అన్నీ ఆటంకాలే అనుకున్నాను. ఇంతలో మా చిన్నన్నకి నామీద అపారమైన ప్రేమ పుట్టి, గబగబ పెన్ను తెచ్చిచ్చాడు వాడికీ, నాకూ కొంచెం స్నేహమలెండి. పెద్దన్నతో తగూలాడినంతగా తగవులాడను గానీ, ఏదో కొంచెం వాడికి తెలుసు నేను కథ రాయబోతున్నానని 'అబ్బ'! వీడికి సమయానికే నా మీద ఎంత ప్రేమురా' అనుకొని గబగబ గదిలో బల్లముందు కూర్చొని మహాగొప్పగా పేపర్ మీద 'రచయిత్రి' అని రాశానో లేదో ఆ అక్షరాలు 'మహారాజావులే కథ' అన్నట్టు వెలా వెలాపోయి వెక్కిరించటం మొదలెట్టాయి. 'వెధవ! సిరా లేని పెన్నిచ్చాడు' అని తిట్టుకుంటూ కుర్చీలోంచి లేచానుగదా, మా వాడు పకపక నవ్వుతూ "ఏం నీవే కంచాలతో సహా అమ్మ నెత్తిన పారేసి ఇదేమో మహాకథ రాస్తుందట కథ చెల్లమ్మ! మళ్ళీ నేనొచ్చేసరికి పూర్తి చేసుంచాకథ." అంటూ ఒక్క చూపుచూసాడు గేలోకి నిజంగా నాకు ఏడుపొచ్చినంతపనైంది. "ఇలా కొద్దు. ఎలాగైనా ఈరోజు వాళ్ళ దరి

సిరోలిన్
మీ దగ్గుకి
కారణము నిర్మూలము
చేస్తుంది

—మీ దగ్గును
అపుట
మాత్రమే కాదు
సిరోలిన్ మీకు దగ్గును
కలిగించే అపాయకరమైన రోగ
క్రిములను నిర్మూలిస్తుంది





# ★ నా తొలి రచన ★

మీద కచ్చకైనా సరే కథ రాయాలి" అని అనుకొని లేచిపోయి పెన్‌లో ఇంక్ పోసుకుందామని అనుకొని కూడ పోనీలే అసలు పదినిముషాల్లో మెయిన్ ఐడియా దాని మీద సంగ్రహంగా రాస్తే, తర్వాత, కంచాలు అవీ కడిగి విపులంగా, విమర్శగా వ్రాయొచ్చు ఇంక్ పోసేలోపల ఆ యిడియా మారిపోవచ్చు అనుకొని నాన్నగారి పెన్ తెచ్చి పేపర్ మీద పెట్టాను. ఆ ఉన్న ఐడియా కాస్తా మాయమైంది. ఏమౌతుంది మరి? ఇన్ని తంటాలైతే. నిజంగా ఇంట్లోవాళ్లను, నన్నూ కూడా మింగేద్దామన్నంత అక్కసు బయలుదేరింది. కండనిండా నీళ్లు నిండాయి. ఇంతలో మా నాన్నగారు వంటింట్లో నుంచి "అమ్మా! భారతీ!" అని పిలిచారు సరి. పూర్తైందిరా కథ అనుకుంటూ విసుగుతో వంటింట్లోకి వెళ్లాను. కథ రాయలేకపోయానే అని ఏడుస్తున్న నన్ను చూచి మా అమ్మ ఖంగారెత్తిపోయి నిజంగా నన్నేదో పిశాచం పట్టుకుందనుకొని నాన్నగారికి వడ్డించబోయే పళ్లెం కాస్తా ఆయన ఆకులో గబ్బున ఎత్తేసింది. నిజంగా నాకు నవ్వొచ్చిందంటే నమ్మండి అంత ఏడుపూ మాయమై ఫక్కున నవ్వాను ఇంత దాక తదేకదృష్టితో ఇదంతా గమనిస్తూన్న నాన్న గారు "ఏమిటమ్మా! అలా వెఱ్ఱిపిల్లలా కాసేపు ఏడుపు, కాసేపు నవ్వును అసలు నీ మనస్సులో ఉద్దేశమేమిటో నాతో చెప్పకూడదుటమ్మా?"

"అది కాదు నాన్నా..." అని నేను అంటూవున్నా వినిపించుకోకుండా "నేను సాయంత్రం వచ్చేసరికి నాతో చెప్పటానికి సిగ్గయితే మీ అమ్మతో చెప్పు. ఆ సమ్మంధం కాకపోతే మరోటి దానికి అంత యిదైపోవాలి నీకిష్టంలేంది నేనుమాత్రం చేస్తానుటమ్మా" అని గబగబా మజ్జిగన్నం తినేసి చెయ్యి కడుక్కుందామని లేచారు నిజంగా నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

నాలుగ్రోజులనాడో సంబంధం వచ్చిందిలెండి దాన్ని గురించి వీళ్లు మాటాడడం. నాకసలా యోచనే లేదు. నవ్వుతో, కోపంతో గదిలోకి వెళ్తునుగదా, బొమ్మలాటకు పోయిన మా చెల్లాయి అప్పుడే దాని ఆటంతా పూర్తయినట్టు ఆ గదిలో చేరి నాన్నగారి పెన్‌తో ఏదో తెగ బరికేస్తోంది, తన పలకమీద. నిజంగా మీరాలోచించండి నా పరిస్థితి ఎలాగుందో. ఇంతలో మా నాన్నగారు "భారతీ! నాకోటు జేబులో పెన్ ఎవరన్నా తీశారా" అంటూ నా గదిలోకొచ్చారు. విరిగిపోయిన పెన్ చేతిలో పట్టుకున్న నన్ను చూసి నా మీద ఎంతకోప మొచ్చిందో నాన్నగారికి. ఆయన కంతకోపం రావటం అదే చూడటం నేను. "ఏమిటే! అలా చూస్తావు వెఱ్ఱిమొహం. ఏం చేశావేమిటే పెన్ను" అని చేతిలోది లాక్కున్నారు

అసలే భయంగా ఉందేమో, ఒణుకుతున్న గొంతుతో, "అది కాదు నాన్న గారూ, కథ రాద్దామనీ..." ఇంతలో నా మాటన్నా పూర్తి గానీయకుండా అందుకున్నారు నాన్నగారు. "ఏడిశావ్, తెలివి తక్కువ పెద్దమ్మా! నీ కథా నిప్పూను. నీ కథ రాయను నా పెన్నే కావాల్సివచ్చిందా? ఇంట్లో ఇంత మందున్నాగు ఏం లాభం? ఒక్కడికీ కలం ఉండదు. పెన్సిలుండదూ. ఛా, కంచాలు కూడ వదిలేసొచ్చింది." అని ఒక్కరుపరిచారు. ఎన్నడూ నాన్నగారి చేత చీవాట్లు తినని నాకు ఎంత ఏడుపొచ్చిందో, పక్కకు తిరిగి చూసేసరికి, టేబిల్ మీద పేపర్సు, వెలా తెలా బోతున్న 'రచయిత' అన్న అక్షరాలు, ఇంక్ లేని పెన్ను, విరిగిన పెన్ను అన్నీ నన్ను చూసి ఒకటే నవ్వు. చచ్చేంత సిగ్గేసి ఏడుస్తూ "వెధవకథ రాయకుంటే మానె చీవాట్లు తిన్నాను, పాతిక రూపాయల పెన్ను పాడుచేశాను" అనుకుంటూ నీళ్ళ ఇంట్లోకి వెళ్ళాను, కంచాలు కడుగుదామని. ఇంతలో తర్డు పీరియడ్ లీవ్ అట వచ్చాడు మా చిన్నన్న "రాశావుటే భారతీ! కథ" అంటూ ఏడుస్తున్న నన్ను చూసి 'ఏమైందే" అంటూ అమ్మదగ్గరికెళ్లాడు ఛీ! ఆ రోజంతా నా మొహం ఎవ్వరికీ చూపలేక పోయాను. ఇంక రాయను బాబూ కథలు! బుద్ధొచ్చింది. పోనీ రాద్దామని పూనుకుంటే ఇన్ని అవాంతిరాలా!

* * *

అదీకథ "కథ రాయాలీ అది అచ్చుపడాలీ, నేనూ ఓ రచయిత్రినవాలీ..." ఇదీ నన్ను పట్టుకుని పీడించిన కథ బాధ. ★


RATNAM'S 'N' OIL
సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.
ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.
డాక్టర్. రత్నం సన్స్,
మలకపేట బిల్డింగ్స్, హైదరాబాదు-2

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుం
ఇష్టమైన నూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద గద్దలు కాట్లు మొటిమలకు
కస్తూరి బత్తులు
ఫ్లవర్ డస్టు
పునుగు-అంబర్ బత్తి
సాండల్ ఫేస్ పవుడర్
నంజనగూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 34 ఆయుర్వేద ఔషధములు
54. బందర్ వీధి, మద్రాసు-1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.